# మినీ కథ

## రుజువు



అందమైన హిల్‌స్టేషన్. శరీరాన్ని వణికించే చలి మనసుని మత్తెక్కించే ప్రకృతి సౌందర్యం. ఐశ్వర్యవంతుల విహార యాత్రాస్థలం.

అక్కడ దూరంగా కొండమీద ఠీవిగా నిలబడి వుంది పేరడైజ్ హోటల్. పేరడైజ్ హోటల్ చాలా పేరు ప్రఖ్యాతులున్న హోటల్.

అందమైన గదులు, చక్కని భోజనం, రకరకాల గేమ్స్, స్విమ్మింగ్ పూల్, 24 గంటలూ వేడినీళ్ళ సౌకర్యం, ఛానల్ మ్యూజిక్, వీడియో సౌకర్యం, బెల్ నొక్కితే హాజరయ్యే బేరర్లు, వగైరా వగైరా హంగులన్నీ ఉన్నాయి, అన్ని హోటల్స్‌లాగే.

అయితే మిగిలిన హోటల్స్‌లో లేని ప్రత్యేకత ఒకటి ఉంది. ఆ హోటల్‌వారు ఒక రూల్‌ని చాలా ఖచ్చితంగా పాటిస్తారు.

ఆ హోటల్‌లో బసచేసే కపుల్స్ తప్పనిసరిగా భార్యాభర్తలై వుండాలి. ఆ నియమాన్ని వారు రూమ్ బుక్‌చేసే సమయంలోనే తెలియజేస్తారు.

మీకు రూమ్ బుక్‌చేశామని తెలియజేయడానికి ఆనందిస్తున్నాం. మీరు వచ్చే సమయంలో మీ వివాహానికి రుజువు తెచ్చుకోవడం మాత్రం మర్చిపోకండేం! అంటూ ఎర్రలైన్‌తో అండర్‌లైన్ చేసి మరీ చెప్తారు.

ఆ హోటల్ లాంజ్‌లో అడుగుపెట్టాడు కృష్ణమూర్తి. కాస్త వెనకగా వస్తోంది రాజ్యలక్ష్మి.

రిసెప్షన్ దగ్గర కాంతి మసక మసగ్గా ఉంది. అక్కడ తెల్లటి ఉలెన్ సూట్ వేసుకుని వున్న ఓ యువకుడు. అతడికి కాస్త దూరంలో నల్లటి ఉలెన్ స్వెట్టర్ వేసుకున్న ఓ అమ్మాయి కూర్చొని కబుర్లాడుకుంటున్నారు.

కృష్ణమూర్తి దగ్గరికి రావడంతో కూర్చున్నవాళ్ళు లేచి నిలబడ్డారు ఇద్దరూ.

చిరునవ్వుతో విష్ చేసి "వాట్ కెన్ ఐ డూ ఫర్ యూ సర్?" వినయంగా అడిగాడా యువకుడు.

"మైనేమీజ్ కృష్ణమూర్తి. ఐయాం కమింగ్ ఫ్రం హైదరాబాద్." అంటూ పరిచయం చేసుకుని ఓ నెల రోజుల ముందుగా తను రూమ్ బుక్‌చేసుకున్న వైనం చెప్పి ఆ హోటల్‌వాళ్ళు పంపిన లెటర్ చూపించాడు.

అది అందుకుని "జస్ట్ ఎ మినిట్ సర్" అంటూ పక్కనున్న రిజిస్టర్ చూశాడు అతను.

"యస్ సర్. మీకు రూమ్ రిజర్వ్ అయిపోయింది సర్. ఫిల్ ది డిటెయిల్స్ హియర్ అండ్ పే ది అడ్వాన్స్. ముందుగా మీమ్యారేజ్ అయినట్లు రుజువు చూపించండి" అన్నాడు వినయంగా.

అలాగే అంటూ బ్రీఫ్ కేస్ తెరిచాడు కృష్ణమూర్తి. అందులో వెతికాడు. కంగారుగా చూసి, జస్ట్‌మినిట్ అంటూ వెనక్కివెళ్ళి ఓ సహారా సూట్‌కేస్ తెచ్చి అందులోనూ ఆదరాబాదరాగా వెతికే

# పొత్తూరి విజయలక్ష్మి

గాడు. మరింత బెదిరిపోతూ మళ్ళీ వెళ్ళి పరో వి. ఐ. పి. సూట్ కేస్ తీసుకొచ్చి అందులోవన్నీ కిందా మీదా వేసేసి గాలించాడు. ఫలితం శూన్యం.

క్రిష్ణమూర్తి ముఖం నల్లగా మాడిపోయింది. వెళ్ళి అతని దగ్గర నిలబడ్డాడు. "చూడండి నాపెళ్ళి ఫొటో మర్చిపోయాను. బంగారుగా బయలుదేరడంలో పొరబాటు అయిపోయింది. బట్ బిలీవ్ మీ వుయ్ ఆర్ వైఫ్ అండ్ హజ్బెండ్." అన్నాడు బ్రతిమాలే ధోరణిలో. వెంటనే ధనామని రిజిష్టర్ మూసేశాడు ఆ యువకుడు. "సారీ సర్ రుజువులేనిదే రూమ్ ఇవ్వం మేము" అన్నాడు.

"చూడండీ గాడ్ ప్రామిస్ చేస్తున్నాను నన్ను నమ్మండి. ఎన్నాళ్ళనించో మీ హోటల్‌లో గడపాలని సర్దాపడుతోంది మా ఆవిడ. ఒకటి కుదిరితే ఇంకోటి కుదరక ఇన్నాళ్ళు వీలుపడలేదు, ఇన్నాళ్ళకి రాగలిగాం. ప్లీజ్ ట్రై టూ అండర్‌స్టాండ్ మీ!" అని బ్రతిమాలాడు.

తల వంచేసుకున్నాడు ఆ యువకుడు.

"నన్నోసారి చూడండి. అయాం ఫార్టీ ఇంకా ఈ వయసులో" అంటూ నచ్చచెప్పి చూశాడు.

ఎంత చేసినా ఎంత చెప్పినా వినిపించుకోలేదు ఆ మాటలతను.

"ఐయాం వెరీ సారీ. రూల్స్ ఆర్ రూల్స్" అనేశాడు మొండిగా.

దిగాలుపడి చెమటలతో మొహం తుడుచుకున్నాడు క్రిష్ణమూర్తి.

దూరంగా నిలబడి క్రిష్ణమూర్తికోసం వెయిట్ చేస్తున్న రాజ్యలక్ష్మి అతనెంతకీ రాకపోవడంతో తనే లోపలికొచ్చింది.

"ఏమిటి? ఏమైంది?" అనుమానంగా అడిగింది.

గతుక్కుమన్నాడు క్రిష్ణమూర్తి. "ఏం లేదు. మన పెళ్ళి ఫొటో తేవడం మర్చిపోయాను అన్నాడు చితుకు చితుకుమంటూ.

"మర్చిపోయారా! శుభం. నేననుకుంటూనే వున్నా. ఇలాటి పనేదో చేస్తారని. అందుకే లక్షసార్లు గుర్తుచేశాను. ఫొటో పెట్టారా! అని అడిగినప్పుడల్లా కొబ్బరికొండంతలాబుర్రూపారు. ఇప్పుడేమో మర్చిపోయానని చల్లగా చెప్తున్నారు.

అసలు మిమ్మల్ని నమ్ముకోడం నాదే బుద్ధితక్కువ. ఏ పని అప్పగించిన ఇంతే మీరు. అయినా నా కిదేమైనా కొత్తా? పెళ్ళయి పదిహేనేళ్ళు అయింది. ఒక్కనాడు ఒక్కపని సవ్యంగా చేశారా మీరు. ఎప్పుడూ ఇంతే. అసలైనా మిమ్మల్ననటం ఎందుకూ?

ఇదంతా నా ఖర్మ, నా గ్రహచారం. పదిహేనేళ్ళు అయింది మిమ్మల్ని కట్టుకుని ఒక్కనాడైనా సుఖపడి అఘోరించానా? కానీండి ఏంచేస్తాం. పూజకొద్దీ పురుషుడు దానంకొద్దీ బిడ్డలు అని పూరికే అన్నారా?" అంటూ ఆపకుండా దెరిగేసింది రాజ్యలక్ష్మి.

నోరెత్తకుండా తలొంచుకుని నిలబడ్డాడు క్రిష్ణమూర్తి.

"సరే. ఇక ఇక్కడ పందిరి గుంజలాగా నిలబడటం దేనికి? పదండి ఇంకో హోటికి పోదాం. ప్చ్ ఖర్మ ఎంతో సర్దా పడ్డాను ఈ హోటల్లో వుండాలని" అని సణుక్కుంటూ గిరుక్కున వెనక్కి తిరిగి విసవిస వెళ్ళిపోయింది రాజ్యలక్ష్మి.

తలొంచుకుని సూట్‌కేసులో తాళాలు వేసేసి రెండూ చెరోచేత్తోనూ పట్టుకుని, బ్రీఫ్‌కేస్ ఎలా తీసికెళ్ళడమా అని తికమకపడి ఎలాగో పట్టుకుని వెనుతిరిగి ఓ అడుగు వేసిన క్రిష్ణమూర్తి వెనకనించి ఎవరో పిలిచినట్లు అయి ఆగిపోయాడు, వెనక్కి తిరిగి చూశాడు.

ఇందాకటి యువకుడే. దగ్గరకు రమ్మని పిల్చాడు, వెంటనే వెళ్ళాడు క్రిష్ణమూర్తి.

"సర్. నా కింకే ఫొటోలూ అక్కర్లేదు. మీ రిద్దరూ భార్యా భర్తలని రూఢిగా తెలిసిపోయింది నాకు!"

"యూ కెన్ ఆక్యుపై యువర్ రూమ్!" అన్నాడు చిరునవ్వుతో తాళాలు అందిస్తూ.

## మీరేంచేస్తారు?

ప్రవంతి నెం : 7లో 'మీరేంచేస్తారు'లో ఇచ్చిన

హైదరాబాదు నగరంలో మీకిష్టమైన ఏదయినా పదిళ్ళు తీసుకోవచ్చని ముఖ్యమంత్రి మీకు ఆఫర్ చేస్తే?

విషయానికి ఎన్నికైన సమాధానాలు. మొదటి ఇద్దరికీ ఒక్కొక్కరికీ పదిరూపాయలు పారితోషికం.

* నేను తీసుకోబోయే పదిళ్ళు 'నాగార్జునా సిమెంటు'తో కట్టారా, లేదా?అని ఆరా తీసిన తర్వాతే తీసుకొంటాను.

–గుత్తి రమేష్‌బాబు (గుంతకల్)

* నన్నెకనక ఇళ్ళు తీసుకోమంటే తెలుగు బావులున్న ఇళ్ళనే తీసుకుంటాను. అన్ని ఇళ్ళకు పసుపురంగే వేయిస్తాను. అన్నింటికి 'తెలుగు నిలయం' సంఖ్య. 1,2,3 ఇల్లా పేర్లు పెడతాను అన్ని ఇళ్ళను తెలుగువాళ్ళకే అద్దెకిస్తాను. వేసవిలో అద్దె ఇస్తున్న వాళ్ళకుమాత్రం ఒక్కో ఇంటికి పదిబిందెల నీళ్ళు ఇచ్చి ఆతర్వాత గ్లాసుడు తెలుగునీరు ఒక తెలుగు రూపాయకు అమ్ముతాను. ఇళ్ళపై వచ్చే బాడుగతో వడ్డీవ్యాపారం చేస్తాను. నీళ్ళు అమ్మగా వచ్చిన తెలుగు డబ్బుతో తెలుగు దానధర్మాలు చేస్తాను. వడ్డీమాత్రం నాకే వినియోగించుకుంటాను. —జె. వాసుకి, డివిజనల్ ఫారెస్టు ఆఫీసు. సోషియల్ ఫారెస్ట్రీడివిజన్, (చిత్తూరు)

* ముఖ్యమంత్రి నా కిష్టమైన పదిళ్ళు తీసుకోమని ఆఫర్‌చేస్తే ముందుగా స్రవంతి పత్రికాఫీసు కోరుకుంటాను. మిగిలిన తొమ్మిదిళ్ళు నా శత్రువులైన వారి ఇళ్ళను కోరుకొనివాటిని తెలుగు మహిళా బహిర్ ప్రవేశానికి విరాళంగా ఇచ్చేస్తాను. స్రవంతి పత్రికాఫీసును మాత్రం నా ఆఫీసంలో ఉంచుకుంటాను. –ఆర్.ఎస్.ప్రసాద్ (గురజాల)

* ముందుగా రామారావుగారి నాచారం భవనం తీసుకుంటాను. ఎందుకంటే అందులో ఏ.సి.తోపాటు అన్ని సౌకర్యాలు ఉంటాయి కనుక. తర్వాత మల్లాది గారిల్లు తీసేసుకుంటాను. ఎందుకంటే ఆ ఇంట్లో కూర్చుని రాస్తే ఆయనలా నేనూ పెద్దరచయిత నైపోతానేమోనని! చివరిగా మిగిలిన ఎనిమిదిళ్ళూ మన మంత్రులవి తీసుకుంటాను. ఆఖరికి : మనకుండొద్దు కదా..."

–నగేష్ (విజయనగరం)